క్లుప్తంగా

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం



కొత్తకోట: కొత్తకోట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న హరిహరపుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి పట్టణానికి చెందిన వైద్యురాలు శ్రీలక్ష్మి నర్సింగ్ హోమ్ యజమాని డాక్టర్ మోహన మహేష్ వారి కుమారుడు భానుతేజ జన్మదినం సందర్భంగా రూ. 2,51,116 విరాళాన్ని ప్రకటించారు. విరాళాన్ని అయ్యప్ప అధ్యక్షుడు ధూపం నాగరాజు, పోగాకు అనిల్‌కుమార్, లింగేశ్వర్, సత్యంసాగర్, గోవింద్, భీమకిషోర్‌కు అందజేశారు.

మెగా పీటీఎం విజయవంతం చేయాలి



పాన్‌గల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈనెల 26న జరిగే మెగా తల్లి దండ్రులు–టీచర్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ తిరుమల్ రావు అన్నారు. బుధవారం కళాశాలల్లో సిబ్బందితో కలిసి సమావేశపు కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమావేశంలో విద్యార్థుల పురోగతి, ప్రతిభాపాటవాలు, బలాలు, బలహీనతలు వారి తల్లిదండ్రులతో చర్చిస్తామన్నారు. సమావేశంలో అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన



మదనాపురం: మండలంలోని దుప్పల్లి, తిర్మలాయపల్లి గ్రామాల్లో బుధవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లల ఎదుగుదలకు దోహదపడుతుందని సీడీపీవో లక్ష్మమ్మ అన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ భారతి, అంగన్‌వాడీ టీచర్లు సారమ్మ, అంతమ్మ, సుజాత, పద్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



అమరచింత: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని బీజేపీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు మేర్వరాజు అన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మేర్వరాజును మండల బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకోసం తొలగించిన జీఎస్టీపై వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు మంగ లావణ్య, వినోద్, మల్లారెడ్డి, దుబాయ్ వెంకటేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నారాయణ, గొల్ల శ్రీనివాస్‌యాదవ్, విష్ణు, రఘురాంరెడ్డి పాల్గొన్నారు.

కుక్కల బెడద నియంత్రణకు చర్యలు



ఆత్మకూర్: చెత్తను ఆరుబయట పారబోస్తే జరిమానాలు విధించి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ అన్నారు. బుధవారం పట్టణంలో వార్డుల అధికారులతో కార్మికులతో కలిసి స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో అనంతరం వార్డుల్లో ఎక్కడ బడితే అక్కడ వీధికుక్కలు ఉన్నాయని కుక్కల తరలింపుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నేడు వైద్యశిబిరం

పాన్‌గల్: నేడు పీహెచ్‌సీలో స్వస్థ్ నారీ శక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా గురువారం జనరల్ మెడిసిన్ నిపుణుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ చంద్రశేఖర్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధులపై ఇబ్బంది ఉన్నవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవచ్చునని డాక్టర్ పేర్కొన్నారు.

అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు

- కొత్త మండలాల్లో సిబ్బందికి కష్టాలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- త్వరితగతిన నిర్మించాలి



రేవల్లిలో నిర్మాణంలో తహసీల్దార్ కార్యాలయం

గోపాల్‌పేట: రేవల్లి మండలం ఏర్పడి ఇప్పటివరకు ఎనిమిదేళ్లు పూర్తి కావొస్తున్నా ఏ ఒక్కశాఖకు ప్రభుత్వ సొంత భవనం లేదు. ముఖ్యమైన తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, మండల పరిషత్ కార్యాలయాలు లేవు. అలాగే ఇటీవల ఏడాది కిందట గోపాల్‌పేట మండలం నుంచి రెండు గ్రామాలు, రేవల్లి మండలం నుంచి మూడు గ్రామాలు, కోడేరు మండలం నుంచి ఆరు పంచాయతీలు కలుపుకొని 11గ్రామ పంచాయతీలతో ఏదుల మండలం ఏర్పాటైంది. కానీ ఇప్పటివరకు ప్రభుత్వ భవనాలు నిర్మించలేదు. దీంతో అధికారులు, అటు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం రేవల్లి మండలంలో తహసీల్దార్ కార్యాలయం, ఏదుల మండల తహసీల్దార్ కార్యాలయాలు నిర్మాణంలో ఉన్నాయి. అవి తొందరగా పూర్తి చేయాలని ఇతర కార్యాలయాలు సైతం పూర్తిస్థాయిలో నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి..

రేవల్లి మండలం, ఏదుల మండలం ఏర్పాటైన తర్వాత సుమారు రెండునెలల క్రితం రేవల్లి తహసీల్దార్ కార్యాలయం నిర్మాణానికి రూ.32లక్షలు, ఏదుల మండల తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి రూ.32 లక్షల మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించారు. రేవల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ప్లింత్ భీములు పూర్తయి పిల్లర్ల నిర్మాణం కొనసాగుతోంది. ఏదులలో సైతం నిర్మాణం కొనసాగుతోంది. రేవల్లిలో ఎంపీడీఓ కార్యాలయం పాఠశాలలోని ఓ భవనంలో, పోలీస్‌స్టేషన్ ఓ ఇంటిలో, తహసీల్దార్ కార్యాలయం ఓ ఇంటిలో అలాగే ఏదులలో మండల పరిషత్ కార్యాలయం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్నాయి. ఇవి కాక మండలంలో ఉండాల్సిన అగ్రికల్చర్ కార్యాలయాలు, మహిళా సమాఖ్య భవనాలు, ఇతర కార్యాలయాలు నిర్మించాల్సి ఉంది. ప్రభుత్వ కార్యాలయాలు తొందరగా నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ఏదుల మండలానికి పోలీస్‌స్టేషన్ సైతం లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని కొన్నిగ్రామాల వారు రేవల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్తుండగా కొన్నిగ్రామాల ప్రజలు గోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

వెంటనే పూర్తి చేయాలి



ఏదుల మండలం ఏర్పడి ఇప్పటికి సుమారు సంవత్సరం అయింది. ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణాలు జరగలేదు. తహసీల్దార్ కార్యాలయం ఒక్కటే నిర్మాణంలో ఉంది. పోలీస్‌స్టేషన్ లేక ప్రజలు రేవల్లి పోలీస్‌స్టేషన్, గోపాల్‌పేట పోలీస్‌స్టేషన్, కోడేరు మండల పోలీస్‌స్టేషన్‌కు వెళ్తున్నారు. మండలంలోని సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

– గడ్డికోపుల మహేష్, చీర్కపల్లి గ్రామం, ఏదుల మండలం

పనులు సాగుతున్నాయి...

రేవల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయం నిర్మాణానికి రూ.32లక్షల మంజూరు కాగా పనులు కొనసాగుతున్నాయి. ఏదుల మండల తహసీల్దార్ కార్యాలయం సైతం రూ.32లక్షలతో పనులు సాగుతున్నాయి. మరో రెండునెలల్లో కార్యాలయాలు పూర్తయ్యే అవకాశం ఉంది. ఇతర కార్యాలయాలు సైతం తొందరలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

– విశ్వనాథ్‌రెడ్డి, పీఆర్ ఏఈ, గోపాల్‌పేట

పురపాలిక సిబ్బంది నిర్లక్ష్యం వీడాలి



సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కమిషనర్

వనపర్తి టౌన్: తాగునీటి సమస్యలపై మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వీడాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు మండిపడ్డారు. బుధవారం 33 వ వార్డులో తాగునీటి ఎద్దడి నెలకొన్న ఎందుకు పరిష్కరించడం లేదని మున్సిపల్ కమిషనర్ లైన్‌మెన్ పై మండిపడ్డారు. వల్లభ్‌నగర్‌లో తాగునీటి సమస్య నెలకొందని మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ ఫిర్యాదు చేయడంతో బుధవారం నేరుగా మాజీ కౌన్సిలర్‌తో కాలనీలో తాగునీటి సమస్యపై ఇంటింటికి తిరిగి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు కమిషనర్‌కు తాగునీటి సమస్యతో నెలల తరబడి ఇబ్బందులు పడుతున్నామని, ఇంజినీరింగ్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోలేదని వాపోయారు. వెంటనే లైన్‌మెన్‌ను పిలిపించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ మాట్లాడుతూ.. కమిషనర్ ఆదేశాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తే నిరసన తెలుపుతామని చెప్పారు.

పురపాలికకు రూ.15 కోట్లు మంజూరు

అమరచింత: మున్సిపాలిటీకి మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో రూ.15కోట్లు మంజూరు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ నాగరాజ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజీలు సమీకృత కార్యాలయాల కోసం ప్రతిపాదనలను మంత్రికి అందించడం జరిగిందన్నారు.

బైక్ దొంగల రిమాండ్

గోపాల్‌పేట: రెండు రోజులక్రితం బైక్ దొంగతనం చేసిన దొంగలను పట్టుకుని బుధవారం రిమాండ్‌కు తరలించామని ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం తెలంగాణ చౌరస్తాలో ద్విచక్ర వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు నేరస్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించారు. విచారించగా ఏదుట్ల శివారులో కోళ్లషెడ్డువద్ద ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్ దొంగిలించామని ఒప్పుకున్నారు. ఏ1 కొంకలిశివయ్య, ఏ2 మండ్ల జనార్దన్ అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి



భూమిపూజ చేస్తున్న మున్సిపల్ కమిషనర్

అమరచింత: ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజ్ అన్నారు. రెండోవార్డులో బుధవారం ఇంటి నిర్మాణానికి భూమిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలో 67 ఇళ్లు మంజూరు అయ్యాయని, వీటిలో ఇదివరకే 11మంది లబ్ధిదారులకు బేస్‌మెంట్ లెవల్‌లో రూ.లక్ష బిల్లు అందిందన్నారు. మూడు విడతల్లో బిల్లులను ప్రభుత్వం మంజూరు చేస్తున్నదన్నారు. ఆర్థికస్థోమత లేని లబ్ధిదారులు మహిళ సంఘం ద్వారా రూ.లక్ష తీసుకుని బిల్లు వచ్చిన వెంటనే చెల్లించే సౌకర్యం గురించి మంత్రి వాకిటి శ్రీహరి మెప్మా అధికారులకు ఆదేశించారన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌డైరెక్టర్ విష్ణు, మున్సిపల్ మేనేజర్ యూసుఫ్, అరుణ్ కుమార్, పి.తిరుమలేష్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అందజేత

ఆత్మకూర్: నూతనంగా వచ్చిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితులకు చోరికి గురైన సెల్‌ఫోన్లలను రికివరిచేసి బుధవారం బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై నరేందర్ తెలిపారు. జూరాల గ్రామానికి చెందిన వడ్ల వెంకటేష్ సెల్‌ఫోన్ ఈనెల 6న చోరీకి గురయిందన్నారు. ఆరేపల్లిలో ఫోన్‌ట్రేస్‌చేసి స్వాధీనం చేసుకుని బాధితులకి అప్పగించినట్లు తెలిపారు.

అన్నపూర్ణగా జగన్మాత...



ఆత్మకూర్‌లోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో అన్నపూర్ణదేవిగా అమ్మవారు



వనపర్తి : పాతబజార్‌లోని కమటేశ్వరి ఆలయంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



కొత్తకోట : శ్రీదత్తకోటిలింగేశ్వరస్వామి ఆలయంలో అన్నపూర్ణాదేవిగా..

సాక్షి, నెట్‌వర్క్: వనపర్తిటౌన్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన బుధవారం అన్నపూర్ణ దేవిగా భక్తులు అలంకరించారు. పాతబజార్‌లోని దక్షిణకాళికాంబ కమటేశ్వర ఆలయంలో, చౌడేశ్వరి దేవి ఆలయం అన్నపూర్ణదేవిగా, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో బాలత్రిపురాసుందరీగా అమ్మవారిని అలంకరించారు.

❖ వనపర్తి రూరల్: వనపర్తి, పెబ్బేరు, శ్రీ రంగాపురం మండలం సూగూరు, పెబ్బేరులో కన్యాకాపరమేశ్వరి, చిట్యాల, అంకూర్, అచ్యుతాపురంలో ఆలయాల్లో అన్నపూర్ణదేవిగా అలంకరించారు.

❖ కొత్తకోట కన్యకాపరమేశ్వరి ఆలయంలో గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కన్యపాశుపత హోమం, సంతాన గౌరీవ్రతం నిర్వహించారు.

❖ కొత్తకోట రూరల్: పట్టణంలోని శ్రీఅంబాభవాని ఆలయంలో మూడోరోజు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. తమిళనాడు నుంచి కళాకారులు అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. వాసవి కన్యకాపరమేశ్వరి దత్తకోటిలింగేశ్వరస్వామి అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు.

❖ ఆత్మకూర్: నీలకంఠే శ్వరస్వామి, కేశవస్వామి ఆలయాల ఆవరణల్లో స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి, బాలబ్రహ్మేశ్వరస్వామిలో, కోట్లాంజనేయస్వామి, అష్టలక్ష్మి, వాల్మీకినగర్‌లో, బీసీకాలనీలో అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు.

❖ అమరచింత: పట్టణంలో శ్రీకృష్ణనగర్‌లోని కాళీ కామాత, విఘ్నేశ్వర భవానినగర్‌లో అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. జమ్ములమ్మ ఆలయంతో పాటు శివ చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఖిల్లాఘనపురం: బద్రినారాయణస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఏపీ ఎమ్మెల్యే మహేశ్వరి

❖ ఖిల్లాఘనపురం: మండలంలోని ఉప్పరిపల్లి బద్రినానారాయణస్వామి ఆలయంలో ఏపీ రాష్ట్రం ఆలేరు ఎమ్మెల్యే జయరాం సతీమణి మహేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఉప్పరిపల్లి గ్రామంలోని బద్రినారాయణ స్వామికి మేము తరుచుగా పూజలు చేస్తుంటామన్నారు.



ఆత్మకూర్‌లో స్వర్ణకారుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కొత్తకోట భవాని శంకర ఆలయంలో అన్నపూర్ణాదేవిగా



వనపర్తి: చిట్యాలలో కోలాటాలు ఆడుతున్న మహిళలు

ప్రాచీన పద్యరచనను కాపాడుకుందాం



కవులను సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ యాదయ్య

వనపర్తిటౌన్: ప్రాచీనమైన పద్య రచనను బ్రతికించుకోవాల్సిన బాధ్యత కవులపై ఉందని, ఇందుకు సాహితివేత్తలు కృషి చేయాలని అదనపు కలెక్టర్ యాదయ్య అన్నారు. భావనా ప్రియ సాహితివేదిక ఆధ్వర్యంలో భద్రాచలంలో నాలుగురోజుల పాటు జరిగే అవధాన, కవి సమ్మేళన, పుస్తకావిష్కరణ జిల్లా కవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవులను కళావేదిక ఆధ్వర్యంలో బుధవారం అదనపుకలెక్టర్ యాదయ్య ఘనంగా సన్మానించారు. ఈ మేరకు అవకాశం పొందిన బైరోజు రాజశేఖర్ (వనపర్తి), దండే సురేశ్‌బాబు (జమ్ములమడుగు), రేవుల శ్రీనివాసులు (కర్నూల్‌కు) చెందిన కవులని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహానంది, సాహితీవేత్తలు చంద్రశేఖర్, డాక్టర్ శ్యాంసుందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా పాల్గొన్న సీపీఐ నాయకులు

పాన్‌గల్: రైతుల కష్టాలను పట్టించుకోకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్మిక సభ్యుడు శ్రీరామ్ విమర్శించారు. యూరియా కొరతను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తానుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కానీ యూరియా కేంద్రాల వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఎంపీడీఓ గోవింద్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, కృష్ణవేణి, రమేష్, చిన్నరాముడు, కుర్మయ్య, హన్మంతు పాల్గొన్నారు.

రైతులకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఖిల్లాఘనపురం: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీ మేరకు గణపసముద్రం రిజర్వాయర్‌కు భూములు ఇస్తున్న రైతులకు రూ. 20లక్షల పరిహారం ఇవ్వాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాళ్ళకృష్ణయ్య అన్నారు. బుధవారం బీఆర్ఎస్ నాయకులు విలేకరులతో మాట్లాడారు. గణపసముద్రం చెరువు 35 ఏళ్లుగా ఎలాంటి నీటివసతులు లేక కనీసం తాగునీటికి కూడా ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల వినతి మేరకు 2017లో నాటి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, మాజీసీఎం కేసీఆర్‌ను ఒప్పించి కేఎల్ఐ నీటి కేటాయింపును పెంచారన్నారు. కొత్త జీఓ ద్వారా రూ.12.60లక్షలు ఇస్తున్నామంటూ మాట్లాడుతున్నారని తెలిపారు. సీఎం నియోజకవర్గం కొండంగల్‌లో రైతులకు రూ.20 లక్షల పరిహారం ఇస్తూ ఇక్కడి రైతులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని లేనియెడల రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థులకు మాజీ మంత్రి సన్మానం



అభినందిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి విద్యావిభాగం: ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఎంబీబీఎస్ సీట్ల భర్తీ ఫలితాల్లో సీట్లు సాధించిన విద్యార్థులను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి మాట్లాడుతూ.. కేసీఆర్ పట్టుదల, దీక్ష, దక్షతల వల్లనే తెలంగాణ విద్యార్థులు ఉన్నత విద్యలో రాణిస్తున్నారన్నారు. తల్లిదండ్రుల ఆర్థికస్థోమత పెరగడంతో పిల్లలను ఉన్నత చదువులవైపు ప్రోత్సహించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో గట్టుయాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, మాణిక్యం, రహీం, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, కొండన్న, లక్ష్మీకాంత్‌రెడ్డి, మందరాము, పానుగంటి విజయమోహన్, అంపటిరాము, రఘు, వినోద్, చోటు, కొలమయ్య, విజయబాబు, సాయి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్: మండలంలోని చిక్కేపల్లి గ్రామానికి చెందిన బీరం రంజిత్‌కుమార్‌రెడ్డి కుటుంబాన్ని బుధవారం మాజీఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. ఎన్‌హెచ్ –44 రాజాపూర్ దగ్గర కారు ప్రమాదంలో బీరం రంజిత్‌కుమార్‌రెడ్డి, మరదలు హారిక మృతి చెందిన విషయం విధితమే. మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకుని మృతుడి తల్లిదండ్రులు, భార్యను పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా అన్నారం గ్రామానికి చెందిన వడ్డె భీమయ్య అనారోగ్యంతో మృతిచెందగా గ్రామానికి చేరుకొని ఆయన పార్థివదేహంపై నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరసాగర్, ఉపాధ్యక్షుడు తిలకేశ్వర్‌గౌడ్, మాజీసర్పంచ్ బాలస్వామియాదవ్, నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజారెడ్డి, వెంకట్రాములుయాదవ్, రామకృష్ణ పాల్గొన్నారు.

సీఎం, మంత్రి వాకిటి చిత్రపటాలకు పాలాభిషేకం



మాట్లాడుతున్న మార్కెట్ చైర్మన్ రహ్మతుల్లా

ఆత్మకూర్: అభివృద్ధే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరిలు ముందుకెళ్తున్నారని వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ రహ్మతుల్లా అన్నారు. బుధవారం స్థానిక గాంధీచౌక్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరమేష్, యువజన రాష్ట్రనాయకుడు తులసిరాజ్, పట్టణ అధ్యక్షుడు శ్రీనుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మున్సిపాలిటీలోని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు రూ.15కోట్లు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులను వెలువరించారని హర్షం ప్రకటించారు. జురాల గ్రామం వద్ద రూ.123కోట్ల నిధులతో బ్రిడ్జి నిర్మాణానికి అక్టోబర్ ఐదో తేదీన సీఎం శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు. ఇచ్చినమాట ప్రకారం మంత్రి వాకిటి శ్రీహరి నిధులను మంజూరు చేయిస్తున్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుని రుణం తీర్చుకుంటామన్నారు.

ఆత్మకూర్‌కు పూర్వవైభవం..

జూరాలవద్ద బ్రిడ్జి నిర్మాణంలో రవాణ సౌకర్యం పెరగనుందని, మున్సిపాలిటీలో అభివృద్ధితో ఆత్మకూర్‌కు పూర్వవైభవం రానుందన్నారు. గత పాలకులు ఆత్మకూర్‌ను పూర్తిగా విస్మరించారని సంస్థానంగా, తాలుకా కేంద్రంగా కొనసాగిన ఆత్మకూర్‌ను ఒక చిన్న గ్రామంగా మార్చారని అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, మణివర్ధన్‌రెడ్డి, గణేష్, మచ్చేందర్‌గౌడ్, ఖాజన్న, సాయిరాఘవ, షాలం, జమాల్, కరణ్ లాల్, గోపాల్, యాదగిరిశెట్టి, మహిమూద్, జుబేర్, రఫీక్, శ్రీను, అశోక్, దామోదర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



ఏఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆత్మకూర్: కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులకు అండగా ఉంటామని ప్రగల్భాలు పలుకుతూ అడుగడుగున రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అఖిలభారత ఐక్యరైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజన్న, జిల్లాకార్యదర్శి హనుమంతు అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. రాష్ట్రానికి కావల్సిన యూరియాను పంపకుండా కేంద్రం మొండి కొర్రీలు పెడుతున్నదన్నారు. అవసరాలను ముందే గుర్తించి యూరియా సమకూర్చడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. కార్యక్రమంలో టీయూసీ జిల్లాఅధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి రాజు, కుర్మన్న, వాసరెడ్డి, కురుమూర్తి, నాగన్న, నారాయణ, వెంకటేష్, నాగేష్ తదితరులు ఉన్నారు.